RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 251 పేజీలు : 8 వెల: రూ : 2 గురువారం ,25 - జనవరి 2024

# నేవీ అధికారుల భేటీలో సీఎం రేవంత్ కీలక నిర్ణయం



వాస్తవ తెలంగాణ న్యూస్ : భారత నావికా దళం తెలంగాణను కీలక స్థావరంగా ఎంచుకుంది. దేశంలోనే రెండో వీఎల్ఎఫ్ కమ్యూనికేషన్ స్టేషన్‌ను వికారాబాద్ జిల్లాలో నెలకొల్పుతోంది. నౌకలు, జలాంతర్గాములతో సంభాషించేందుకు నావికా దళం వీఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్ స్టేషన్‌ను ఉపయోగిస్తుంది. వికారాబాద్ మండలం పూడూరు సమీపంలోని దామగూడెం అటవీ ప్రాంతంలో ఈ స్టేషన్ ఏర్పాటు చేయనుంది.దేశంలోనే ఇది రెండో స్టేషన్. తమిళనాడులోని తిరునెల్వేలిలో ఉన్న ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్ మొట్ట మొదటిది. 1990 నుంచి అది నావికా దళానికి సేవలందిస్తోంది. రెండో రాడార్ స్టేషన్ ఏర్పాటుకు తెలంగాణ అనువైన ప్రాంతంగా విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ ఇప్పటికే గుర్తించింది. 2010 నుంచి నావికా దళం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది. పర్యావరణ అనుమతులు, క్లియరెన్స్ అన్నీ వచ్చినప్పటికీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా భూముల కేటాయింపు ముందుకు సాగలేదు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టుకు ఉన్న అడ్డంకులన్నీ తొలిగిపోయాయి. కమోడోర్ కార్తీక్ శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీప్ దాస్ బుధవారం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని కలిశారు. వికారాబాద్ డీఎఫ్ వో, నావల్ కమాండ్ ఏజెన్సీ అధికారులు అటవీ భూముల బదిలీ ఒప్పందంపై సంతకాలు చేశారు. దామగూడెం రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న 1,174 హెక్టార్ల అటవీ భూమిని నేవీకి అప్పగించారు.2014లోనే కేంద్ర అటవీ పర్యావరణ శాఖ నేవీ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అటవీ భూమి అప్పగించేందుకు రూ.133.54 కోట్ల కాంపా నిధులు, భూసంరక్షణ చర్యలకు చేపట్టే పనులకు రూ.18.56 కోట్లను నేవీ చెల్లించింది. ఈ ప్రాజెక్టును రద్దు చేయాలని కోరుతూ దామగూడెం ఫారెస్ట్ ప్రొటెక్షన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన షరతులకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపాదించిన అటవీ ప్రాంతంలో ఒక ఆలయం ఉంది. దీనికి ఇబ్బంది తలెత్తకుండా చూడటం, ఇతరులను అనుమతించేందుకు నేవీ అంగీకరించింది.ఇక్కడ నేవీ స్టేషన్ తో పాటు ఏర్పడే టౌన్‌షిప్‌లో స్కూళ్లు, హాస్పిటళ్లు, బ్యాంకులు, మార్కెట్లు ఉంటాయి. ఈ నేవీ యూనిట్‌లో దాదాపు 600 మంది నావికాదళంతో పాటు ఇతర సాధారణ పౌరులుంటారు. దాదాపు 2,500 నుంచి 3,000 మంది ఈ టౌన్‌షిప్‌లో నివసిస్తారు. విస్తృతంగా మొక్కలు నాటి పెంచడం ద్వారా ఈ ప్రాంతంలో జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు తగిన చర్యలు చేపడుతారు. ఈ ప్రాజెక్టులో భాగంగానే దామగుండం రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ దాదాపు 27 కి.మీ రోడ్డు నిర్మిస్తారు. 2027లో ఈ కొత్త వీఎల్ఎఫ్ సెంటర్ పూర్తవనుంది.

## కాంగ్రెస్ మా సోదరిని ప్రయోగించింది



తిరుపతి, జనవరి 24, వాస్తవ తెలంగాణ న్యూస్ : కాంగ్రెస్ చెత్త రాజకీయం చేస్తోందని ఏపీ సీఎం జగన్ విమర్శించారు. కుటుంబాన్ని చీల్చి రాజకీయం చేస్తోందని ఫైర్ అయ్యారు. తిరుపతిలో ఇండియా టుడే ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో పాల్గొన్న సీఎం జగన్.. ఈ కామెంట్స్ చేశారు. గతంలో తన బాబాయ్‌ను మంత్రిని చేసి కాంగ్రెస్ తమపై ప్రయోగించిందని చెప్పారు. చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ మరోసారి సోదరని తన పైకి ప్రయోగించిందని పేర్కొన్నారు. దేవుడు వారికి గుణపాఠం చెబుతారన్నారు జగన్. ప్రజా వ్యతిరేకత ఉన్నందునే కొందరికి టికెట్లు ఇవ్వలేదని స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన కూటమితోనే తమకి పోటీ అన్నారు. ప్రజలు తమవైపే ఉన్నట్లు భావిస్తున్నామన్నారు జగన్. చంద్రబాబు విషయంలో ప్రతీకారం అన్నది లేనే లేదని.. సీఐడీ దుర్వినియోగ ఆరోపణలు అర్థరహితమన్నారు. ఏపీ అభివృద్ధి కోసమే కేంద్రంతో సఖ్యతగా ఉన్నట్లు స్పష్టం చేశారు.ఇక ఏపీలో విద్యా సంస్కరణలపై సీఎం జగన్ కీలక కామెంట్స్ చేశారు. పేదరికం తొలగించేందుకు చదువుపై పెట్టుబడి పెట్టడం మినహా మరో మార్గం లేదన్నది తన బలమైన నమ్మకమన్నారు. నాణ్యమైన విద్య అందుకోవడం ప్రతీ ఒక్కరి హక్కు కావాలని చెప్పారు. గతంలో పేదలకు తెలుగు మీడియంలో బోధన జరిగేది, ధనిక పిల్లలు ఇంగ్లీషులో చదివేవారని.. ఆ పరిస్థితి తాము పూర్తిగా మార్చివేసి.. పేదలకు సైతం ఆంగ్ల విద్యను చేరువ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం బోధించేలా చేయరాదని విమర్శించే వాళ్ల పిల్లలు ఏ మీడియంలో చదువుతున్నారు? అని సీఎం ప్రశ్నించారు. పిల్లలకు ఈజీగా అర్థమయ్యేలా.. పాఠ్యపుస్తకాల్లో ఒక పేజీలో తెలుగు, మరో పేజీలో ఇంగ్లీష్ పెట్టినట్లు తెలిపారు. నాడు-నేడు తీసుకొచ్చి పాఠశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామన్నారు. 62వేల తరగతి గదులుంటే .. 40 వేల తరగతి గదుల్లో ఇంటరాక్టివ్ టీవీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.8వ తరగతి విద్యార్థులందరికీ ఒక ఆధునికమైన టాబ్ నేర్చుకునేందుకు అందించినట్లు సీఎం తెలిపారు. బోధనకు అదనంగా అంతర్జాతీయ ఖ్యాతి గడించిన బైజూస్ అంశాలను చేర్చినట్లు వివరించారు. ఐదేళ్ల తర్వాత ఏపీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో బ్యాక్యులరేట్ సర్టిఫికెట్ కోసం పోటీ పడతారన్నారు జగన్. %×దీ%, ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కలిసి పని చేస్తున్నట్లు తెలిపారు. ఏటా ఒక్కో తరగతి పెంచుకుంటూ.. చిన్న నుంచి పెద్ద తరగతుల వారికి %×దీ% బోధన ఇస్తున్నామన్నారు.

## ఉప్పల్‌లో భారత్, ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్..



### హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు

గురువారం (జనవరి 25) నుంచి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. గురువారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే ఈనెల 29 వరకు అంటే మొత్తం ఐదు రోజుల పాటు జరగనుంది. మ్యాచ్ కోసం ఇరు జట్లు ఇప్పటికే హైదరాబాద్ నగరానికి చేరుకున్నాయి. ప్రాక్టీస్ కూడా షురూ చేశాయి. సుమారు ఆరేళ్ల తర్వాత ఉప్పల్ స్టేడియంలో టెస్ట్ క్రికెట్ మ్యాచ్ జరగనుంది. ఈ సందర్భంగా నగరవాసులతో పాటు క్రికెట్ అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. దీంతో స్టేడియంలోకి క్రికెట్ ప్రేక్షకులను ఉదయం 6.30 నిమిషాలకే అనుమతించనున్నారు. గ్రౌండ్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. స్టేడియం చుట్టూ 360 సీసీ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే ఈ మ్యాచ్ కొనసాగే ఐదు రోజుల పాటు ఉప్పల్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపు ఉంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## ప్రజల మనసులు తిరిగి గెలుచుకుందాం : కేటీఆర్



ప్రజలను కించపరిచేలా మాట్లాడొద్దని బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌కు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘2001 ఏప్రిల్ 27 నాడు జలదృశ్యంలో పార్టీ పుట్టిన నాడు మొదటి సమావేశం జరిగింది. ఆ నాడు ఉద్యమానికి ఊపిరిలూదింది.. ఊపిరిపోసింది ఇదే కరీంనగర్ గడ్డ. ఎస్సారార్ కాలేజీలో ఆ నాడు 2లక్షల పైచీలుకు తెలంగాణ ప్రజలు కదిలివచ్చి.. తెలంగాణ ఉద్యమం సజీవంగా ఉంది.. తెలంగాణ నినాదం సజీవంగా.. తెలంగాణ రావాలన్న కోరిక బలంగా ఉందని దేశం మొత్తానికి చాటిచెప్పిన సందర్భం సింహగర్జన’ అన్నారు.

## పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన జానీ మాస్టర్.



టాలీవుడ్ స్టార్ కొరియోగ్రాఫర్ షేక్ జానీ మాస్టర్ జనసేన పార్టీలో చేరారు. బుధవారం (జనవరి 24) మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన జనసేన కండువా కప్పుకున్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన జానీ మాస్టర్ గత కొన్నిరోజులుగా అక్కడే విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. అవసరమైన వారికి ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నాడు. దీంతో ఆయన రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం సాగింది. అందుకు తగ్గట్టుగానే తానెంతో అభిమానించే పవన్ కల్యాణ్ జనసేన పార్టీలో చేరారు. త్వరలో ఏపీలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లోనూ జానీ మాస్టర్ పోటీ చేసే అవకాశముందని తెలుస్తోంది. నెల్లూరు అసెంబ్లీ స్థానం నుంచి ఈ స్టార్ కొరియోగ్రాఫర్ బరిలోకి దిగనున్నాడని ప్రచారం సాగుతోందిటాలీవుడ్‌లో స్వయంకృషితో ఎదిగిన అతి కొద్ది మంది కొరియోగ్రాఫర్లలో జానీ మాస్టర్ కూడా ఒకరు. 2009 నితిన్ ద్రోణ సినిమాతో డ్యాన్స్‌మాస్టర్‌గా అడుగుపెట్టారాయన. రామ్ చరణ్‌తో రచ్చ, నాయక్, ఎవడు, రంగస్థలం, అల్లు అర్జున్‌తో జులాయి, ఇద్దరమ్మాయిలతో, రేసు గుర్రం, సన్ ఆఫ్ సత్యమూర్తి, అలా వైకుంఠ పురంలో, యంగ్ టైగర్‌తో ఎన్టీఆర్‌తో బాద్షా, టెంపర్, నాన్నకు ప్రేమతో అరవింద సమేత వీర రాఘవ, రామ్ పోతినేనితో ఇస్మార్ట్ శంకర్ వంటి హిట్ సినిమాలకు కొరియోగ్రాఫర్‌గా వ్యవహరించారు. తమిళంలో విజయ్, కన్నడలో సుదీప్ వంటి స్టార్ హీరోలతో పనిచేసిన ఆయన బాలీవుడ్‌లో సల్మాన్‌ఖాన్ తదితర స్టార్ హీరోలతోనూ వర్క్ చేశారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి








చిలుకానగర్, జనవరి 24 ( వాస్తవ తెలంగాణ ): చిలుకా నగర్ డివిజన్ లోని ఈస్ట్ కళ్యాణ పురి వార్డు కార్యాలయంలో వయోవృద్ధుల భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనను సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించినందుకు అభ్యుదయ వయోవృద్ధుల అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జి హెచ్ ఎం సి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు సంతోషంగా ఉందని, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ప్రభుత్వ స్థలంలో నూతన భవనాన్ని ఏర్పాటు చేయిస్తానని అన్నారు. వయోవృద్ధుల అసోసియేషన్ అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ లకు వయోవృద్ధుల అసోసియేషన్ సభ్యుల తరపునుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఎల్లప్పుడూ వారి నాయకత్వాన్ని బలపరుస్తూ వారికి మా పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎస్. చెన్నయ్య, రాజశేఖర్, శ్యాం ప్రసాద్ , వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఈస్ట్ కళ్యాణ్ పూరి అధ్యక్ష కార్యదర్శులు సతీష్, రత్న కుమార్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ , డివిజన్ అధ్యక్షులు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్ , సీనియర్ నాయకులు ఎద్దుల కొండల రెడ్డి పిటాల నరేష్, జెల్లీ మోహన్, గుడి మధుసూదన్ రెడ్డి,చేర్యాల శ్రీనివాస్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, అల్లిబిల్లి మహేందర్, బాలేందర్,ఘౌస్ షఫీ, హనీఫ్, సత్యవతి, శైనాజ్, ఉమా, శారదా, పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిపై మళ్లీ కాంగ్రెస్ జెండానే ఎగరేద్దాం.





**ముఖ్యమంత్రి రేవంత్ కు మరోసారి బహుమానంగా ఇద్దాం**

**- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, జనవరి 24 ( వాస్తవ తెలంగాణ ):** మల్కాజిగిరిలో మరోసారి చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమవుతోంది. లోక్ సభ ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ జెండా పాతుదామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ని పార్లమెంటుకు పంపి, ముఖ్యమంత్రి చేసిన ఘనత మల్కాజిగిరిదేనన్న ఆయన.... మరోసారి గెలిచి బహుమానంగా ఇద్దామని చెప్పారు. పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో ఏ.ఎస్ రావ్ నగర్, చెర్లపల్లి డివిజన్ నాయకులతో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. రాబోయే లోక్ సభ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పరమేశ్వర్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గానికి 10 కోట్ల నిధులను కేటాయించిన విషయాన్ని గుర్తు చేసిన పరమేశ్వర్ రెడ్డి.. నియోజకవర్గంలో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,సీనియర్ నాయకులు, ఏ.ఎస్ రావ్ నగర్ కి చెందిన రాఘవ రెడ్డి, అంజి రెడ్డి, వీవీ రాజు, అల్లూరయ్య, గడ్డం ప్రసాద్, పెద్ది శ్రీను, పెద్ది నాగరాజు, అజిద్, లింగం, విట్టల్ , చెర్లపల్లి డివిజన్ కు చెందిన



గడ్డం యాదగిరి, సీతారాం రెడ్డి, పోచయ్య, వెంకట్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, వంశీ తదితరులు పాల్గొన్నారు

# బీరప్ప దేవాదాయం షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేసిన పరమేశ్వర్ రెడ్డి



రామంతపూర్, జనవరి 24 ( వాస్తవ తెలంగాణ ):రామంతాపూర్ లోని బీరప్ప దేవాలయం షెడ్ నిర్మాణానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. సోమవారం జరిగిన భూమి పూజకు పరమేశ్వర్ రెడ్డి గారు ముఖ్య



అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి కురుమసంఘం నాయకుల తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో రేవు కృష్ణయ్య ,తౌఫిక్ ,సుర్వి మురళి గౌడ్ ,వల్లపు



శ్రీకాంత్ యాదవ్ ,బాలం బిక్షపతి ,రావుల జంగయ్య ,నామ్ రాజి రెడ్డి ,షాగా రవీందర్ ,షాగా శ్రీధర్ ,ఉపేందర్ రెడ్డి ,రావుల నాగయ్య ,బాలయ్య ,వల్లూరి మల్లయ్య ,సందీప్ ,భాస్కర్ ,జిల్లు ,అశోక్ ,యోగి ,అఘమయ్య,శగా శ్రీనివాస్ ,సతీష్ గౌడ్ ,సాయి ,కవిడే యాదయ్య ,శ్రీశైలం ,నయీమ్ ,ఆంజనేయులు ,కనకాల వెంకటేష్ ,కొండూరి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# చాయ్ పే ములఖత్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, జనవరి 24 (వాస్తవ తెలంగాణ న్యూస్ ): ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి బుధవారం శ్రీరామ్ నగర్ కాలనీలోని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు రేగళ్ల సతీష్ రెడ్డి నివాసంలో చాయిపే ములాఖత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి కాలనీ సమస్యలు అవసరాలను అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా అన్ని సమస్యలకు పరిష్కారం చూపి శ్రీరామ్ నగర్ కాలనీ అభివృద్ధి పథంలో నిలుపుతానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను సతీష్ రెడ్డి ఘనంగా సత్కరించి అయ్యప్ప స్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోదాసు లక్ష్మీనారాయణ, సంజీవరెడ్డి, మధుకర్ రెడ్డి, మహేష్ గౌడ్, నవీన్ గౌడ్, బాల నరసింహ, గిల్బర్ట్ మహేష్, సహారా రవీందర్రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, జనవరి 24 ( వాస్తవ తెలంగాణ ):రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





కాప్రా, జనవరి 24 ( వాస్తవ తెలంగాణ ): కాప్రా డివిజన్ శ్రీరామ నగర్ కాలనీ లో సీసీ కెమేరాల ఓపెంగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీసీ కెమేరాల వలన మన ఇంటిని ఆఫీస్ , కాలనీలలో ఏర్పాటు చెయ్యటం వలన భద్రతా నిఘా పెంచుకొని ప్రశాంతంగా జీవనం కొనసాగించవచ్చుని పేర్కొన్నారు.ఇళ్లలో కాని, కాలనీలలో దొంగతనాలు జరిగిన కూడా దొంగలను గుర్తించి దొంగలకు పట్టించటంలో సీసీ కెమేరాలు చాలా ఉపయోగపడతాయని ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు నవీన్ గౌడ్, కాలనీ ప్రెసెడెంట్ చంద్రమౌళి ,జనరల్ సెక్రటరి పెంటారెడ్డి, సి సి ఎస్ ప్రెసిడెంట్ సంజీవ్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్ ,రేగళ్ల సతిష్ రెడ్డి ,తదితరులు పాల్గోన్నారు.

# హబ్సిగూడ డివిజన్ లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి



**- కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ వినతి**

హబ్సిగూడ, జనవరి 24 ( వాస్తవ తెలంగాణ ):హబ్సిగూడ డివిజన్ లో పెండింగులో ఉన్న పనులను పూర్తి చేయాలని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ ను బుధవారం ఆయన కార్యాలయంలో హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రామ్ రెడ్డి నగర్ లో పెండింగ్ లో ఉన్న ట్రంక్ లైన్ పనులను, వాసవి నగర్ రాక్ కటింగ్ పనులు, శ్రీనివాసపురం జంక్షన్ యు జి డి లైన్, హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 రీ మోడలింగ్ యు జి డి లైన్, రవీంద్ర నగర్ లీకేజ్ కొత్త లైన్ కంప్లైంట్ లు త్వరగా పూర్తి చేయాలని కోరారు. అందుకు జిఎం సంతోష్ కుమార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే పెండింగ్ పనులను పూర్తి చేస్తామని కార్పొరేటర్కు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డి జి ఎం రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుని గా ఎన్నికైన గంధ మల్ల ఆనంద్ గౌడ్ ను సన్మానించిన ఉప్పల్ బిజెపి శ్రేణులు

ఉప్పల్, జనవరి 24 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా పదవి బాధ్యతలు స్వీకరించిన గంధం మల్ల ఆనంద్ గౌడ్ ని, భారతీయ జనతా పార్టీ ఉప్పల్ నియోజకవర్గ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ అధికార ప్రతినిధి వేములకొండ సోమశేఖర్ గౌడ్, రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, ఉప్పల్ నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, మేడ్చల్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, రాష్ట్ర గీతా సెల్ కన్వీనర్ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, హబ్సిగూడ డివిజన్ బిజెపి



ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లా చారి, డివిజన్ ఓబిసి ప్రధాన కార్యదర్శి హరిబాబు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# ఉప్పల్ స్టేడియంలో 1500 మంది పోలీస్ లతో భారీ బందోబస్తు



**-నేటి నుండి ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ మ్యాచ్ లు**

ఉప్పల్, జనవరి 24 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగే ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ మ్యాచ్ కు కట్టదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్టు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. బుధవారం ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. 1500 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ప్రజలు పోలీసులు సూచించిన మార్గాల్లోనే వెళ్లాలన్నారు. ఎవరైనా బ్లాకులో టికెట్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 360 సీసీ కెమెరాలతో నిఘా పెట్టినట్టు ఆయన చెపా-ఎరు. మ్యాచ్ మధ్యలో ఎవరూ స్టేడియంలోకి రావద్దని సూచించారు. వాహనాల పార్కింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, లాప్ టాప్స్, లైటర్స్, హెల్మెట్స్, పవర్ బ్యాంక్స్, అవుట్ సైడ్ ఫుడ్ స్టేడియంలోకి అనుమతి లేదని తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**విద్యుత్ శాఖ ఏ ఏ ఈ ఎన్ రామ్ రెడ్డి**

**హబ్సిగూడ, జనవరి 24 ( వాస్తవ తెలంగాణ ):**శాఖపరమైన మరమ్మత్తులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా హబ్సిగూడ సెక్షన్ పరిధిలో 11కె. వి ఐ ఎస్ ఐ ఫీడర్ 33/11కె. వి సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏ ఏ ఈ ఎన్ రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని వివేకానంద నగర్, జెఎస్ఎన్ కాలనీ, జి జి కాలనీ, రవీంద్ర నగర్ కాలనీ రోడ్ నెంబర్ 6 నుండి 27 వరకు ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. అలాగే 11కె. వి స్నేహపురి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఫీడర్ పరిధిలోని స్నేహపురి కాలనీ, వి.ఎస్. టి కాలనీ, శ్రీనగర్ కాలనీ భవాని నగర్ స్ట్రీట్ నెంబర్ 3 నుండి 5 వరకు, నాచారం మెయిన్ రోడ్డు ప్రాంతంలో



ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గెలిపించండి అవినీతి లేకుండా పని చేస్తా

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ : వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బాపట్ల నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట, కార్యక్రమం లో భాగంగా కర్లపాలెం మండలం లోని యజలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకుల తో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం ఉమ్మడి మానిఫెస్టో లోని సంక్షేమ పథకాలు గురుంచి వివరించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ .ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్. ఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా గెలిపించండి అవినీతి చేయకుండా పని చేస్తా.. మీకు నేను హామీ ఇస్తున్నా .ప్రస్తుతం ఉన్న వైసిపి ప్రభుత్వం తో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురౌతున్నారు.తెలుదేశం పార్టీ హయాంలోనే నిరుద్యోగులకు ఎన్నోఉపాధి అవకాశాల కల్పన కల్పించింది వైసిపి ప్రభుత్వములో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు.తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే మినీ మేనిఫోస్టో లోని 6 పథకాలు అములు చేస్తాం ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు





# కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై అవగాహన

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గత ఐదు రోజులుగా రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రచార కార్యక్రమం ఈరోజు ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ దగ్గర ముగింపు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వద్దేపల్లి రాంచందర్ పాల్గొని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పతకాల తో ముద్రించిన క్యాలెండర్ ను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రదాని నరేంద్రమోడీ గత పది సంవత్సరాలుగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించరని పేద వారికోసం సురక్షిత తాగునీటి సదుపాయం కల్పిస్తూ యాబై నాలుగు లక్షల కొళాయి కనెక్షన్లు ఇచ్చారని పీఎం జన ఆరోగ్య యోజన ద్వారా సంవత్సరానికి కుటుంబానికి ఐదు లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నారని తెలిపారు సుకన్య సంవృద్ది యోజన ద్వారా బాలికల పేరిట పన్నెండు లక్షల ఖాతాలు ప్రారంభించారని సరియైన పౌష్టికత తో దేశానికి వెలుగు నింపేందుకు పోషకాహార కార్యక్రమం కింద 22,23 లక్షల మందికి పైగా మహిళలు బాలలకు ప్రయోజనాలు కలుగుతున్నాయని ఇలా చెప్పుకుంటు పోతే దేశప్రజల కోసం ఎన్నో సంక్షేమలు పతకాలు



చేపడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక, బీజేపీ జనగామ మండల అధ్యక్షులు మామిడి సంపత్,నాయకులు గుండ్రతి మల్లయ్య మరియు బ్యాంకు అధికారులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ నిరుద్యోగులకు అలర్ట్..

**ఏపీపీఎస్సీ గ్రూప్ -1 ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పెంపు! ఎప్పటివరకంటే**

**అమరావతి, జనవరి 24:** ఆంధ్రప్రదేశ్ గ్రూప్ -1 అభ్యర్థులకు దరఖాస్తు గడువును పెంచుతున్నట్లు ఏపీపీఎస్సీ తాజాగా ప్రకటించింది. ముందుగా ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారం జనవరి 21తో దరఖాస్తుకు తుది గడువు ముగియనుంది. అయితే తాజాగా అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు జనవరి 28వ తేదీవరకు దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. కాగా డిసెంబర్‌లో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల అయిన సంగతి తెలిసిందే. మొత్తం 81 గ్రూప్ 1 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటన జారీ చేసింది. వాటిల్లో డిప్యూటీ కలెక్టర్ పోస్టులు 9, ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ 18, డీఎస్పీ (సివిల్) పోస్టులు 26, రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ పోస్టులు 6, కోఆపరేటివ్ సర్వీసెస్‌లో డిప్యూటీ రిజిస్ట్రార్ పోస్టులు 5, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పోస్టులు 4 వరకు ఉన్నాయి.వీటితోపాటు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి పోస్టులు 3, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ పోస్టులు 1, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి పోస్టులు 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ పోస్టులు 2, జైళ్ల శాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్ పోస్టులు 1, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులు 1, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ -2 పోస్టులు 1, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పోస్టులు 1 ఉన్నాయి. వీటన్నింటినీ నియామక ప్రక్రియ ద్వారా భర్తీ చేయనున్నట్లు వెల్లడించింది. మార్చి 17న ప్రిలిమినరీ పరీక్ష జరుగుతుంది. ఈ పరీక్ష ఆఫ్‌లైన్ మోడ్‌లో ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వం




వెల్లడించింది. మెయిన్ పరీక్ష డిస్క్రిప్టివ్ విధానంలో జరుగుతుంది. అయితే కమిషన్ మెయిన్స్ తేదీని ఇంకా ఖరారు చేయలేదు.తెలంగాణ ప్రవేశ పరీక్షలకు త్వరలోనే కన్వీనర్ల నియామకం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహించే ఏడు ప్రవేశ పరీక్షల టైం టేబుల్ ఇప్పటికే విడుదలైన సంగతి తెలిసిందే. వీటిల్లో కొన్నింటికి కొత్త కన్వీనర్లను నియమించనున్నారు. గత ఏడాది ఎడ్‌సెట్ కన్వీనర్‌గా పనిచేసిన ఓయూ విద్యా విభాగం ప్రొఫెసర్ రామకృష్ణ పదవీ విరమణ పొందారు. దీంతో ఆయన స్థానంలో కొత్త వారిని నియమించాల్సి ఉంది. నిబంధనల ప్రకారం ప్రొఫెసర్ స్థాయి వారినే కన్వీనర్‌గా నియమించాలి. ప్రస్తుతం ఓయూలో ఇద్దరే ప్రొఫెసర్లు ఉన్నారు. వారిలో ఒకరిని నియమించనున్నారు.

# జిల్లా రాజకీయాలలో గొట్టిపాటిది ప్రత్యేక స్థానం

**ఆయన వర్ధనతి సందర్భంగా ప్రత్యేక కథనం..**
**డా/ఎస్.బాబూరావు ప్రత్యేక ప్రతినిధి**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ) : దాదాపు మూడున్నర దశాబ్దాల పాటు కావలి రాజకీయాలలో తులసీదళం పాత్ర పోషించిన రాజకీయ ఘనాపాటి గొట్టిపాటి. గ్రామ సర్పంచ్ పదవి నుంచి జిల్లా పరిషత్ ఇన్చార్జి ఛైర్మన్ పదవి వరకూ (పూర్తి అధికారాలతో) చేపట్టిన నాయకుడు ఆయన. జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాళెం గ్రామంలో సంపన్న రైతు కుటుంబంలో జన్మించిన కొండపనాయుడు విద్యాధికుడు. 1960 దశకంలో రాజకీయ రంగప్రవేశం చేశారు. 1967లో గొట్టిపాటి సుబ్బానాయుడు ఎమ్.ఎల్.ఏ. గా పోటీ చేసినప్పుడు ఆయన గెలుపుకు కృషి చేశారు. 1972 ఎన్నికలలో కావలి నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్, ఇతర పార్టీల అభ్యర్థులను మట్టి కరిపించి శాసనసభకు ఎన్నికయ్యారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించడంతో తిరిగి ఎన్నికలు జరిగేవరకు అంటే 1972 నుండి 1978 వరకు కావలి శాసన సభ్యులుగా దాదాపు 7 సంవత్సరాలు పనిచేశారు. సోమశిల ఉత్తర కాలువ సాధన కోసం జీవితాంతం పోరాడిన రైతు బాంధవుడు. 1983లో తెలుగుదేశం పార్టీ స్థాపించిన అన్న ఎన్.టి.ఆర్. పిలుపుతో ఆ పార్టీలో అప్పటి దేశం పార్టీ అభ్యర్థి పాతళ్ళపల్లి వెంగళరావును ఎమ్.ఎల్.ఏ.గా గెలిపించుటలో గొట్టిపాటి కృషి ఎంతో వుంది. 1985లో పార్టీ తనకు టిక్కెట్ ఇవ్వలేదు. అయినా పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. 1989లో మరోసారి పాతాళ్ళపల్లి వెంగళరావు పోటీ చేసినపుడు ఆయన గెలుపుకు విస్తృతంగా కృషి చేశా-ారు. పాత కావలి నియోజకవర్గం కావలి, కావలి రూరల్, జలదంకి, కలిగిరి, కొండాపురం మండలాలతో పాటు ఉదయగిరి నియోజకవర్గంలోని మండలాలలో కూడా ఆయనకు పట్టు వుంది. ఎల్.ఎమ్.బి. బ్యాంకు ఛైర్మన్ గా పనిచేసినపుడు అవిభక్త నెల్లూరుజిల్లా ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని కురిచేడు వరకు గొట్టిపాటి రైతులకు రుణాలు మంజూరు చేయించి నేటికి ఆ ప్రాంత ప్రజల స్మరణలో నిలిచివున్నారు. 1994లో తిరిగి టిక్కెట్కు ప్రయత్నించారు. పార్టీ వంటేరు వేణుగోపాలరెడ్డికి టిక్కెట్ ఇవ్వడంతో అభిమానుల ఒత్తిడితో ఇండిపెండెంట్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికలలో అప్పటి అధికార కాంగ్రెస్ అభ్యర్థి కలిగి యానాదిరెడ్డి, దేశం అభ్యర్థి వంటేరులకు గట్టి పోటీ యిచ్చి పోటీని ముక్కోణపు పోటీగా మార్చి రాష్ట్రంలో అందరి దృష్టి కావలిపై కేంద్రీకృతమయ్యేలా చేశారు. కొండపనాయుడు ఇండిపెండెంట్గా బరిలో నిలిచి దాదాపు 18 వేల ఓట్లు సాధించడంతో తెలుగుదేశం అభ్యర్థి వంటేరు ఓడిపోయారు. జిల్లాలో కాంగ్రెస్ గెలిచిన





ఏకైక సీటు కావలి. దీనిని బట్టి కావలి నియోజకవర్గంలో గొట్టిపాటికి వున్న పట్టు అవగతం చేసుకోవచ్చు. 1999లో తిరిగి వంటేరు వేణుగోపాలరెడ్డి దేశం అభ్యర్థిగా కరణం బలరామకృష్ణమూర్తి ఒంగోలు ఎమ్.పి. అభ్యర్థిగా బరిలో దించారు. నారా చంద్రబాబు నాయుడు సూచనలతో వారిరువురి గెలుపును తన స్వంత ప్రతిష్టగా తీసుకుని వారిని గెలిపించారు. 1999లో పార్టీ అధికారంలోకి వచ్చాక గొట్టిపాటికి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేర్చబడలేదు. దీంతో పార్టీ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలానికి ఆయన జనవరి 25వ తేది మరణించారు. సర్పంచ్గా, సింగిల్ విండో అధ్యక్షుడిగా, సమితి అధ్యక్షునిగా, శాసన సభ్యునిగా,జిల్లా పరిషత్ ఇంఛార్జ్ ఛైర్మన్ గా యిలా ఏ బాధ్యత చేపట్టినా ఆ పదవులకు వన్నె తెచ్చారు. నీతి నిజాయితీలకు ఆయన నిలువెత్తు దర్పణంగా ఆయనది కావలి ప్రజల మదిలో చెరగని సంతకం. ఆయన కాలంలో ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి సామాజిక ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు నందించారు. 1978 తర్వాత ఎటువంటి అధికారిక పదవి లేకపోయినా తనువు చాలించే వరకు దాదాపు 23 సంవత్సరాలు తన వర్గాన్ని కాపాడుకుంటూ తనను నమ్ముకున్న వారికి ఏ పని కావాలన్నా క్షణాల మీద చేయించి పెట్టే సమర్థత ఆయనకే సొంత ఆయన మరణించి దాదాపు 23 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ ఆయన వర్గం బలంగా వుంది. కావలి రాజకీయాలలో గొట్టిపాటి ఎటువైపు మొగ్గితే వారిదే విజయం. ఆయనది తులసీదళం పాత్ర. ఈ రాజకీయ గనాపాటి ఎప్పటికీ చిరంజీవే. జనవరి 25వ తేదీ ఆయన వర్ధంతిని ప్రతి యేటావలె ఈ యేడాది కూడా ఘనంగా నిర్వహిస్తున్నారు గొట్టిపాటి కొండపనాయుడ్ వర్థంతి సందర్భంగా అక్షరాంజలి.

# రూరల్ నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడలను ప్రారంభించిన ఎంపీ ఆదాల

**క్రీడాకారులతో కలిసి క్రికెట్ బ్యాటింగ్ చేసిన ఎంపీ ఆదాల.**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : గ్రామీణ ప్రాంతాలలోని యువతీ యువకుల్లో క్రీడా ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో తెలుగు క్రీడాకారులు రాణించాలన్న మంచి సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం దిగ్విజయంగా గ్రామీణా ప్రాంతాలలోని సచివాలయం, గ్రామపంచాయతీ, మండలాల స్థాయిలలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో నిర్దేశించించిన క్రీడలలో విజేతలైన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి ఆడదాం ఆంధ్రా క్రీడా పోటీలను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి బుధవారం నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో ప్రారంభించారు. ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డితో మాజీ డీసీసీబీ ఛైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు ఆర్డీవో డాక్టర్ మలోలా, నగర కమిషనర్ వికాస్ మర్మత్, డీయస్డీఓ యతిరాజ్, ఏయంసీ ఛైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, స్థానిక డివిజన్ ఇన్చార్జ్ సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, ఎంపిడీఓ వీ. సైలేంద్రకుమార్ తదితరులతోపాటు పలువురు కార్పొరేటర్స్, డివిజన్ ఇన్చార్జ్ లు, పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.





# ఆర్ జి1 ఏరియా ఉత్తమ సింగరేణియనన్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: ఉత్తమ ఉద్యోగులు మరియు ఉత్తమఅధికారి, ఉత్ వీరినిహ75వ గణతంత్ర దినోత్సవవేడుకలను పురస్కరించుకొని తేది. 26.01.2024 రోజున జవహర్ లాల్ నెహ్రూస్టేడియంలో నందు ఉదయం ఆర్.జి.1 ఏరియా జియం శ్రీ చింతల శ్రీనివాసు చేతులమీదుగా విరికి సన్మాన కార్యక్రమం ఉంటుంది ఉత్తమ సింగరేణి-యన్ మరియు ఉత్తమ అధికారినిహకొత్తగూడెంలోనిర్వహించు సెంట్రల్ కార్యక్రమం నందు ముఖ్య అతితులచేహసన్మాన కార్యక్రమం జరుగుతుందని వారు అన్నారు.


LIST OF BEST EMPLOYEES TO BE HONOURED ON 26.01.2024 IN RG.I AREA

| Name / EC No. / Designation / Mine | Photo | Name / EC No. / Designation / Mine | Photo |
|---|---|---|---|
| Ponaganti Lingaiah 947422 Coal Cutter Gdk.1 & 3 Incline | | Botika Mondi 978562 Supportman Gdk.1 & 3 Incline | |
| Meesala Mallaiah 1017319 Supportman GDK-2&2A Incline | | Earavelly Rajaiah 0883822 Coal Cutter GDK-2&2A Incline | |
| Chinthala Thirupathaiah 978871 Continues Miner Operator GDK-11 incline | | Khaja Tajuddin 2928288 Electrician GDK-11 incline | |
| Suram Mohan Reddy 2871635 General Mazd(Sur) GDK-CM(2,2A&5) | | Bonukala Venkata Swamy 1475656 Chainman GDK-CM(2,2A&5) | |

Best Singarenian : Sri Perati Bhagavan Reddy, E.C.No. 1176579, LHD/SL Operator, GDK-11 Incline - to be felicitated at Central Kothagudem.

Best Officer: Sri Anil Gabale, Colliery Manager, GDK-CM(2,2A&5), EC No. 04 RG-1- to be felicitated at Central function

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ బుధవారం నాడు గోదావరిఖనిలోని భాస్కరరావు భవన్ ఏఐటీయూసీ కార్యాలయంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల రాష్ట్రస్థాయి జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా కర్షకులు కార్మికులు కలిసి చేపట్టే సమ్మె గురించి భవిష్యత్తు కార్యాచరణ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు బుర్ర తిరుపతి ఏఐటీయూసీ , మేదరి సారయ్య సీఐటీయూ , పూసాల తిరుపతి,తోకల రమేష్ , ఈ.నరేష్ , ఈ రాజేందర్ , హాజరై మాట్లాడుతూ, ఫిబ్రవరి 16వ తేదీన జరిగే సమ్మెలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు. 18 రోజుల సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, కోలిండియా వేతనాలను తక్షణమే అమలు చేయాలని, జీవో నెంబర్ 22 ప్రకారం గా వేతనాలు చెల్లించాలని, చట్ట ప్రకారంగా రావలసిన హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు,ఫిబ్రవరి16న జరిగే దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని,కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను విడదీసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు కోడ్ లు తయారు చేశారని కార్మికులాన్ని కట్టు బానిసలుగా చేసారని అన్నారు, కార్మిక వ్యతిరేక నాలుగు కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులు




తమ సమస్యలను పరిష్కారం కోసం జరిగే ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు,కనీస వేతనం 26వేలు ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జనవరి 29వ తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో సమ్మె నోటీస్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. మూడు రీజియన్లలో, భూపాలపల్లిలో సదస్సులు జరపాలని, జనరల్ బాడీ లు మీటింగులు జరిపి సమ్మెకు సిద్ధం చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇంకా ఈ సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఎంఏ గౌస్ , ఉల్లి మొగిలి, బి అశోక్ , టి నరహరి రావు, చెరుకు శంకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో మృతి చెందిన అన్నం శివపార్వతీ ఆఖరి మజిలీ

యాత్రకు చేయూత నిచ్చిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు చింతల భాస్కరరావు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పదునాల్గవ డివిజన్ ఎలకలపల్లి గేటు కు చెందిన అన్నం శివపార్వతీ మంగళవారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారని స్థానికులు తెలిపారు, అన్నం శివపార్వతీ రామగుండం మున్సిపల్ కార్యాలయంలో ఇంటి పన్ను విభాగంలో పని చేసేదని, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో వైద్యం తీసుకుంటూ మంగళవారం రాత్రి మరణించిందని అన్నం శివపార్వతీ అంత్రక్రియలు చేయడం కోసం సహాయం కోరగా బుధవారం రోజున జరిగే అంతిమ యాత్రకు సంబంధించిన సామానులు మృతురాలు ఇంటి దగ్గరికి పంపించడం జరిగిందని స్థానికులు తెలిపారు, అన్నం శివపార్వతీ యొక్క కుటుంబం సభ్యులు మడిపెల్లి మల్లేష్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి అంతిమయాత్రకు కావలసిన సామాన్లు చింతల భాస్కర్ రావు సహకారంతో పంపించామని ఫౌండేషన్ అధ్యక్షులు మల్లేష్ తెలిపారు ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ నేను చేసే ప్రతి సేవా కార్యక్రమాలలో తన వంతు సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు చింతల భాస్కరరావు గారికి బాదిత కుటుంబాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మల్లేష్ అన్నారు,అన్నం శివపార్వతీ అంతిమ-యాత్రకు సహాయం అందించిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు చింతల భాస్కరరావు కి మరియు అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు 14వ డివిజన్ ప్రజలు మరియు బాధిత కుటుంబం దాతలను అభినందించారు



# సంగారెడ్డి కలెక్టరేట్లో ఓటరు ముగ్గుల పోటీలు

వాస్తవ తెలంగాణ సంగారెడ్డి న్యూస్. టి మాణిక్యం. 1జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ఓటరు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా ఉద్యోగులు ముగ్గుల పోటీల్లో ఉత్సవంగా పాల్గొన్నారు. ఓటు విలువ తెలిసేలా ముగ్గులను వేసి ఆకట్టుకున్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు అందరూ ఓటర్గా నమోదు కావడంతో పాటు ఎన్నికల సమయంలో సమర్థులైన వారిని ఎన్నుకోవాలన్నా సందేశంతో ముగ్గుల పోటీలు నిర్వహించారని కలెక్టర్ గారు పేర్కొన్నారు.



# శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన: మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మున్సిపల్ పరిధి లోని 10వ వార్డు బ్రాహ్మణపల్లి, వెంకటాపూర్ ,గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి.అనంతరం పదో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో. బిఆర్ఎస్ .బిజెపి .పార్టీల నుండి బారీ మొత్తంలో కార్యకర్తలు నాయకులు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే తుమ్ముకుంట నర్సారెడ్డి సమక్షంలోచేరడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలచేస్తున్న అరు పథకాలను అర్హులైన అందరికీ అందేలా చూస్తామని అన్నారు ఈ గత ప్రభుత్వంలో వెంకటాపూర్, బ్రాహ్మణపల్లి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని . దొరల పాలన సాగిందని, మట్టి మాఫియా రాజ్యమేలిందని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఆకాశానికి భూమికి మధ్య వ్యత్యాసం ఉండేదని. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని, బడుగు బలహీన వర్గాలకు నిజమైన నిరుపేదలకు



న్యాయం జరుగుతుందని ఆరు గ్యారెంటీ స్కీములు పేదలకు ఎంతగానో ఉపయోగంగా ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ పథకాలు నచ్చి,గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ,నేతమహేందర్ రెడ్డి. పల్లెల రవీందర్. భగవాన్ రెడ్డి, విశ్వరాజు,శశిభూషణ్ రెడ్డి. నాగరాజు గౌడ్, మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి. బీసీ సెల్ అధ్యక్షుడు సత్యనారాయణ. వేమారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,జింక మల్లేశం. మండల యూత్ అధ్యక్షుడు మన్నే రవీందర్. దామోదర్ రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు

# హెచ్ఐవి: ఎయిడ్స్ పై అవగాహన సదస్సు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్. టి. మాణిక్యం. జానపద కళాసంతి వారి ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన హెచ్ఐవి, ఎయిడ్స్ ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. ప్రదర్శనలో పాల్గొన్న మేనేజింగ్ డైరెక్టర్ ఉప్పలయ్య కళా ప్రదర్శనలతో మాట్లాడుతూ. హెచ్ఐవి అనేది ఒక అంటూ వ్యాధి అలాంటి వాటికి దూరంగా ఉండాలని కల ప్రదర్శన నిర్వహించారు జీవితాలను పాడు చేసుకోవద్దని కుటుంబం అనేది మంచి మార్గమని తెలిపారు. శ్రీలు కానీ, పురుషులు గాని, మంచి మార్గాన్ని ఎంచుకొని నడవాలని కళాకారులు వివరించారు. తిరుగుబోతులకు మార్గదర్శకంగా మరియు పిల్లలకు తల్లిదండ్రులు చిన్ననాటి నుండి మంచి మార్గం చూపించాలని కళాకారుల బృందం తెలిపారు. ఇట్టి ప్రదర్శనలో మేనేజింగ్ డైరెక్టర్. ఉప్పలయ్య స్టాఫ్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్




ప్రభాకర్, డి ఆర్ కే సూపర్వైజర్స్ పాల్గొని. సంగారెడ్డి లోని గల్లి గల్లీలలో ప్రదర్శన నిర్వహించారు హెచ్ఐవి ఎయిడ్స్ కు అవగాహన నిర్వహించడం గర్వకారణమని ఉప్పలయ్య తెలిపారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గంజాయి చాక్లెటు

_ విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు యాబయ్ ఒకటి గంజాయి చాక్లెట్స్ స్వాధీనంరామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ఈ సోమవారం రోజున పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దపల్లి పట్టణం అమర్ నగర్ లోని వెల్డింగ్ షాప్ లో పనిచేసే వ్యక్తి గంజాయి చాక్లెట్స్ అమ్ముతున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి ఎస్ఐ మల్లేష్ మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు అమర్ నగర్ లో అనుమానస్పదంగా ఒక వ్యక్తి కనపడగా అతన్ని తనిఖీ చేయగా గంజాయి చాక్లెట్స్ లు లభించాయి. అనంతరం అతడిని విచారించగ అతని పేరు అర్సలన్ అన్సారీ అని తెలిపి చెడు అలవాట్లకు, గంజాయి కి బానిసై గంజాయి చాక్లేట్స్ తాను తినడం కోసం మరియు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో ఉత్తర ప్రదేశ్ లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి చాక్లెట్స్ కొనుగోలు చేసి పెద్దపల్లి ప్రాంతంలోని అమాయకపు స్టూడెంట్స్, యువత కి ఎక్కువ ధరకు అమ్ముతానని తెలపడం జరిగింది. నిందితున్ని అతని వద్ద లభించిన గంజాయి చాక్లెట్స్ స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ కోసం పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.నిందితుడు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడు. తదుపరి విచారణ కోసం వారికి వివరాలు అందచేయడం జరిగింది,తెలిపారు




# రామగుండం ఆటో యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:ఆటో డ్రైవర్స్, ఓనర్స్ యూనియన్, రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి పదవులకు ఎన్నికల ప్రక్రియను చేపట్టగా.వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి.ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్లు వేశారు.వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రేణికుంట్ల సురేష్,హా ఆరెల్లి విజయ్ కుమార్, యండి సర్వర్ పాష, మాదాసు మనోహర్ నామినేషన్ల వేయగా. సురేష్, సర్వర్, మనోహర్ తమ నామినేషన్లు ఉపసంహరించుకోగా, ప్రధాన కార్యదర్శి పదవికి ఈర్ల అయిలయ్య, గాజుల రాజశేఖర్ నామినేషన్ వేయగా.ఈర్ల అయిలయ్య తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు.ఈ మేరకు.పార్టీలకు అతీతంగా.ఆటో డ్రేవర్ల సంక్షేమానికి పాటుపడుతున్న యూనియన్ కు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకోగా.నామినేషన్ల ఉపసంహరణ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ గా.ఆరెల్లి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా గాజుల రాజ శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఫలితాన్ని ఎన్నికల నిర్వహణ కమిటి బాధ్యులుదయానంద్ గాంధీ, వేల్పుల మురళీధర్



యాదవ్ గడమల్ల వరలక్ష్మి, నారమల్ల రమేష్ ప్రకటించారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వినతి పత్రం

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:రామగుండం నియోజకవర్గం అభివృద్దే నా లక్ష్యమని, నా మీద నమ్మకంతో గెలిపించిన ప్రజలకు నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కృషి చేస్తున్నారు. ఈ మేరకు హైదరాబాద్ లో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కలసి వినతి పత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మాట్లాడుతూ. ఎల్కలపల్లి నుంచి కన్నాల, కుక్కలగూడూరు నుంచి తక్కలపల్లి, రామగుండం నుంచి రైల్వే స్టేషన్, పోట్యాల నుంచి మల్రిపల్లి, కుక్కలగూడూరు నుంచి ఈసంపేట, ఎంపిడివో కార్యాలయం నుండి రామగుండం, పెద్దంపేట వరకు సుమారు 25 కోట్ల రూపాయలతో అంతర్గం, పాలకుర్తి, రామగుండంకు సంబంధించిన ఆర్ అండ్ బి రోడ్లను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కూరగా దీనికి ఆయన సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసా-మని హామీ ఇచ్చారు. దీంతో రామగుండం నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్లను పూర్తి స్థాయిలో చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏలా అయితే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారో అలాగే రామగుండం నియోజకవర్గం లో కూడా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇప్పటికే రామగుండం కార్పొరేషన్ కు ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించడంతో పాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. రామగుండం నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్లతో సుందరీకరణగా మార-ుతుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గానికి ఇతర శాఖలకు



సంబంధించిన నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామన్నారు

# సంపూర్ణ ఆరోగ్యం యోగ తోనే సాధ్యం

యోగా శిక్షకులు సరెడ్డి బిక్షపతి రెడ్డి
విద్యార్థులకు ఉచిత యోగ శిక్షణ ప్రారంభం

సంపూర్ణ ఆరోగ్యం యోగ విద్యతోనే సాధ్యమవుతుందని యోగా శిక్షకులు వివేకానంద సేవ సమితి అధ్యక్షుడు సరెడ్డి గారి బిక్షపతి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఏఎస్ విద్యా విహార్ పాఠశాలలో ఉచిత యోగా శిక్షణ తరగతులను ప్రారంభించి యోగ విద్య పై విద్యార్థులకు మెలకువలను సూచనలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు యోగాసనాలు వేయించి యోగ విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల నిర్వాహకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో సీతారాముల కళ్యాణ్ ఉత్సవ వేడుకలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్.పునర్వాసు నక్షత్రం పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని శ్రీరామ మందిరంలో సీతారాముల కళ్యాణం వేడుకలు బుధవారం నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని జరిపించారు. స్వామివారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. భక్తులందరూ కలిసి వేడుకలలో జై శ్రీరామ్ జై శ్రీరామ్ అని సీతారాం సీతారాము పాటలను ఆలపిస్తూ స్వామివారి సన్నిధిలో. భక్తులందరూ కలిసి భక్తిశ్రద్ధలతో సీతారామ మందిరంలో రాముని పాటలు కీర్తిస్తూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# సంగారెడ్డి చెరువు కట్టపై చెత్త కుప్పలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్. టి. మాణిక్యం సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ చెరువు కట్ట పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం వేస్తున్నారు. దాంతో ఉదయం, సాయంత్రం కాలినడకన వెళ్లే వారికి దుర్వాసన వస్తుంది చెరువు కట్ట పైన నడిచి వెళ్లాలంటే కంపు కొడుతుందని స్థానికులు తెలిపారు. ప్రతిరోజు అదే కట్టపై మార్నింగ్ సాయంత్రం వాకింగ్ చేస్తుంటారు వారందరూ కూడా ఇలాంటి కంపును భరించలేక. ఈ విషయంలో పలుసార్లు మున్సిపల్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ కమిషనర్ సుజాతను అడగగా చెరువు కట్టపై చెత్తను తొలగించే చర్యలు త్వరలోనే తీసుకుంటామని తెలిపారు.



# శెట్టిపల్లి గోపాలయ్య ఉత్తర క్రియలకు హాజరైన కొండ్రెడ్డి



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : 23వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పడారుపల్లి గ్రామంలో బుధవారం జరిగిన శెట్టిపల్లి గోపాలయ్య ఉత్తర క్రియలకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపాలయ్య కుమారుడు శెట్టిపల్లి వెంకటేశ్వర్లును విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పరామర్శించారు. అంతకుముందు 23వ డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డితో కలిసి శెట్టిపల్లి గోపాలయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ -2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, వై శ్రీనివాసులు రెడ్డి, వై మల్లికార్జున్ రెడ్డి, పి మస్తాన్ రెడ్డి, శివయ్య, వి మల్లికార్జున్ రెడ్డి, రంగయ్య, సుబ్బారావు, తదితరులు శెట్టిపల్లి గోపాలయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

# వావిలేటుపాడులో అభివృద్ధి పనులకు ఎంపీ ఆదాల శంకుస్థాపన.

**ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణా పనులకు ఎంపీ శంకుస్థాపన.**



**నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో బుధవారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. 12వ డివిజన్లోని వావ్లేటిపాడు ఎస్టి కాలనీలో నెల్లూరు నగరం మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, యంపీపీ బూడిద విజయకుమార్, ఏయంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, క్లస్టర్ -1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పొట్లూరు జయవర్ధన్, మాజీ ఏయంసీ చైర్మన్ ఎంబెటి ఏసునాయుడు, కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, రాష్ట్ర వైస్సార్సీపీ బీసీ విభాగం కార్యదర్శి సీహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైస్సార్సీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర యూత్ అధికార ప్రతినిధి జీవీ ప్రసాద్, శ్రీ ఇరుకలల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, లేబురూ పరమేశ్వరరెడ్డి, యాకసిరి శరత్ చంద్ర, కువ్వాకొలు బాబ్జి యాదవ్, ఐరెడ్డి సుబ్బారెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, బోయిల్ల ఆది రెడ్డి,తాళ్లూరు సురేష్ బాబు, సిహెచ్ సూరిబాబు, స్వర్ణ జీవన్ ప్రసాద్, దువ్వూరు భాస్కర్ రెడ్డి, షేక్ మహమ్మద్ వలి, వై శ్రీనివాసులురెడ్డి, ఓ మురళీరెడ్డి స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

# శ్రీ ఆలేటి ఎల్లమ్మ తల్లి హుండీ ఆదాయం 3,89,114




పాలకుర్తి జనవరి 24(వాస్తవ తెలంగాణ):జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామ శివారులో జరిగిన ఆలేటి ఎల్లవ జాతరకు వేలంపాట ద్వారా రూ 1,23 లక్షలు, పట్నాలు రూ 59వేలు, పుట్టు వెంట్రుకలు రూ 6,500వేలు, హుండీ లెక్కింపు ద్వారా 2 లక్షల 6 వేల 14 రూపాయలు మొత్తం ఆదాయం 3,89,114 లక్షలు వచ్చినట్లు గ్రామ సర్పంచ్ జలగం నాగభూషణం తెలిపారు.

# కంటోన్మెంట్ డిపోలో డ్రైవర్స్ డే వేడుకలు

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ డిపో లో డ్రైవర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రామ్మోహన్ మాట్లాడుతూ డిపోలో డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ శ్రీపతి కృష్ణ అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ బాల్ రాజ్ సూపర్వైజర్లందరూ డ్రైవర్లకు పూలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియపరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు సన్మానించి పూలతో అభినందనలు తెలియపరిచారు



# ఓటు హక్కు చివరి తేదీ ఫిబ్రవరి ఆరు

పాలకుర్తి,జనవరి 24(వాస్తవ తెలంగాణ):పాలకుర్తి మండల పరిధి లో ఓటు హక్కు కలిగిఉన్న డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హతలు కలిగి ఉన్న గ్రాడ్యుయెట్స్ లు, వారి డిగ్రీ తేదీ 01.11.2020 నాటికి పూర్తి చేయబడి ఉన్న ప్రతి ఒక్క గ్రాడ్యుయెట్స్ రాబోయే వరంగల్- ఖమ్మం- నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలలో ఓటు హక్కు పొందుటకు చివరి తేదీ 06.02.2024 కావున అర్హత కల్గిఉన్న ప్రతి గ్రాడ్యుయెట్స్ ఆన్లైన్ ద్వారా గాని లేదా ఫామ్-18 దరఖాస్తు ను నింపి నేరుగా తహశీల్దార్ కార్యాలయం లో సమర్పించవలసినదిగా కోరనైనది.

# బాల్య వివాహాలపై విద్యార్థినిలకు అవగాహన

పాలకుర్తి,జనవరి 24(వాస్తవ తెలంగాణ): కేజీబీవీ పాలకుర్తి నందు బుధవారం రోజు నేషనల్ గర్ల్ చైల్డ్ సందర్భంగా బాల్య వివాహాలు వాటి వల్ల ఎదురయ్యే అవరోధాలు, లింగ వివక్ష మొదలగు మొదలగు అంశాలపై విద్యార్థినిలకు అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ స్ఫూర్తి స్పందన ,రమణ పాల్గొన్నారు. ఆశా వర్కర్లు రజిత ,సరిత టీచర్లు హైమావతి ,సంధ్య, సుప్రియ ,వాణిశ్రీ ,ఆశ్లేష ,మానస, సరిత ,శైలజ,స్వప్న విద్యార్థినిలు పాల్గొన్నారు ఇందులో స్కిట్ బాల్యవివాహాలపై ప్రదర్శన ఆకట్టుకుందని నవీన స్పెషల్ ఆఫీసర్ కేజీబీవీ అన్నారు.



# పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలి

**తీన్మార్ మల్లన్న టీం జిల్లా కో కన్వీనర్ బ్రహ్మాచారి**

పాలకుర్తి,జనవరి 24(నమస్తే, హైదరాబాద్):ఖమ్మం ,నల్గొండ,వరంగల్ స్థాయిలోని పట్టభద్రులందరు త్వరలో ఎం.ఎల్.సి ఎన్నికలు ఉన్నందున,నియోజకవర్గ స్థాయిలో ఉన్నటువంటి అర్హత కలిగిన యువతీ యువకులు అందరూ ఓటర్ గా నమోదు చేసుకొని ఎన్నికలలో పాల్గొని సరైన నాయకులను ఎన్నుకునే అవకాశం సద్వినియోగం చేసుకోగలరని తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కో కన్వీనర్ కాసోజు బ్రహ్మాచారి అన్నారు.అతను మాట్లాడుతూ ..ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన గళాన్ని ప్రజల కోసం చట్టసభలో వినిపించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్ ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి మన సమస్యల పరిష్కారాన్ని ప్రజా పాలన ద్వారా నెరవేర్చుకుందాం అని అన్నారు.



# పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిని అరెస్టు చేసిన ఎస్సై శ్రవణ్ కుమార్

వాస్తవ తెలంగాణ కొడకండ్ల మండల కేంద్రంలో పోలీసులు తనిఖీ చేస్తుండగా టాటా ఏసీ లో అక్రమంగా తరలిస్తున్న 30 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్టు కొడకండ్ల ఎస్సై శ్రవణ్ కుమార్. తెలిపారు. వారి వివరాలప్రకారం భువనగిరికి చెందిన. మాలోతు గన్యా. మాలోతు రాజేందర్. మూడోవంతు నరేష్. గుగులోతు రాజు. ధరావత్ మొగిలి. మీరు కలిసి బియ్యాన్ని తరలిస్తుండగా వీరిపై కేసు నమోదు చేసి టాటా ఏసీని సీజ్ చేసినట్టు తెలిపారు. అనంతరం సివిల్ సప్లై అధికారులతో పంచినామా నిర్వహించి వారికి ఒప్ప చెప్పారు. ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలో. ఏ ఎస్ ఐ రమేష్. హెడ్ కానిస్టేబుల్ లో కనుక స్వామి. రఘుపతి. సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు



# జన నీరాజనాల నడుమ విజయీభవ యాత్ర







**దివంగత మంత్రి గౌతమ్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేకపాటి**

**కోటితీర్థంలో రూ.1.80 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**శివాలయంలో ప్రత్యేక పూజలు**

**ప్రజలు దీవిస్తే సంక్షేమ పాలన కొనసాగిస్తాం : ఎమ్మెల్యే మేకపాటి**

**చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :**ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవ యాత్ర జన నీరాజనాల నడుమ ప్రజల ఆశీర్వాదాలతో సాగుతోంది. నియోజకవర్గంలోని చేజర్ల మండలం కోటితీర్థం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే మేకపాటి విజయీభవ యాత్రను నిర్వహించారు.కోటితీర్థంకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించి తమ గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించాలంటూ సాదరంగా ఆహ్వానం పలికారు.తొలుత ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటితీర్థంలోని శివాలయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతోపూర్ణకుంభస్వాగతంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యే మేకపాటికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. అనంతరం కోటితీర్థంలో రూ.1.80 కోట్లతో పలు అభివృద్ధి పనలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా కోటితీర్థంలోని గంగిరెడ్డి కాలువ బ్రిడ్జి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, స్వచ్ఛభారత్ షెడ్ ప్రారంభించారు. అనంతరం ప్రతి ఇంటికి తాగునీటికి సరఫరా చేసే పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతలకు సేవలందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాలు పూర్తి కావడంతో వాటిని ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఎమ్మెల్యే మేకపాటి ప్రారంభోత్సవం నిర్వహించారు.గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో గ్రామంలో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం అందరికి తాగునీటిని అందించే ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో మేకపాటి గౌతమ్ రెడ్డి ఘాట్ పేరుతో ఏర్పాటు చేసిన దివంగత మంత్రివర్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభోత్సవం నిర్వహించారు. తన సోదరుడిపై ఇంతటి అభిమానాన్ని చూపుతూ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై నిర్వాహకులను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అభినందించారు. తమ కుటుంబాన్ని ఆదరిస్తున్న ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయీభవ యాత్రలో భాగంగా ప్రచారరథంపై నుండి ఎమ్మెల్యే మేకపాటి గ్రామంలో పర్యటించారు. ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడుతూ జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ కొనసాగించేలా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రమిస్తున్నారని, దీంతో రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందిందని, పేదరికం తగ్గు ముఖం పట్టిందని పేర్కొన్నారు.

రెవెన్యూ వ్యవస్థలో ముఖ్యమంత్రి తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల కారణంగా 35 మందికి చెందిన 50 ఎకరాల చుక్కల భూముల సమస్య పరిష్కారమైందని, అసైన్ మెంట్ కింద 45 మంది రైతులకు 60 ఎకరాలు అందచేయడం జరిగింది, సర్వీస్ ఇనాం కింద 30 ఎకరాలు, సాదాబైనామా కింద 50 ఎకరాలు, నోషనల్ ఖాతాల సమస్యలు పరిష్కారం కావడంతో 40 ఎకరాల్లో 29 మంది రైతులకు సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల కింద 1028 మంది లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాల్లో రూ.4.31 కోట్లు మంజూరు కాగా మిగిలిన సంక్షేమ పథకాల కింద రూ.1.03 కోట్లు నిధులు మంజూరు అయినట్లు వివరించారు. గ్రామంలో ఇప్పటి వరకు తమ దృష్టికి తీసుకొచ్చిన 52 సమస్యలకు గాను 50 పూర్తి చేయడం జరిగిందని, ఎఫ్ డిఆర్ నిధుల కింద రూ.55 లక్షల వరకు అందచేసి అభివృద్ధికి సహకారం అందించినట్లు తెలిపారు. కోటితీర్థంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కోటేశ్వరస్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేసేందుకు రూ.3 కోట్లు నిధులు మంజూరు చేయించినటల్ వివరించారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేశారని, గత ప్రభుత్వంలో మేము అందించిన సంక్షేమ పథకాల్లో 10 శాతం కూడా అందించలేదని, ప్రజలు ఈ విషయాలన్నింటిని గమనించి సంక్షేమ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని కోరారు.

# బేటీ బచాబో బేటీ పడావో కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాలి



జాతీయ బాలికల దినోత్సవంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, బేటీ బచావో... బేటీ పడావో కార్యక్రమాన్ని మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా మరింత ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్లో 14వ జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమన్ని ప్రారంభించారు. అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, మాట్లాడుతూ... బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకారం వంటి అంశాలపై అవగాహనా కలిగిస్తూ దేశంలో బాలికలను ముందుకు నడిపించేందుకు బాలికల సంఖ్యను పెంచేందుకు, వారికి తగిన రక్షణ, ఆరోగ్యకర వాతావరణం కల్పించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో వివరించారు. "భేటీ బచావో భేటీ పడావో "అనే పథకంతో దేశ వ్యాప్తంగా బాలికల రక్షణ, చదువు దిశగా ప్రయత్నిస్తుందన్నారు. బాలికల సంక్షేమం కోసం జరుగుతున్న కార్యక్రమాలను మరింత ముందుకి తీసుకెళ్తుందని తెలిపారు. అనంతరము బాలికలు సమాజానికి మణిహారం, బాలికలకు రక్షణ కల్పిద్దాం వారి బంగారు భవితకు పునాది వేదం స్వేచ్ఛా యుతమైన వాతావరణం మరియు పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదాం బాలికలను బ్రతకనిద్దాం, చదవనిద్ధం 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేద్దాం మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దామని అదనపు కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ కమిటీ ఛైర్పర్సన్ రాజారెడ్డి, కమిటి సభ్యులు, జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి, జిల్లా విద్యా శాఖ అధికారులు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, రాచకొండ, సైబరాబాద్ షీ%--% టీమ్ అధికారులు, ఎన్జీవో, మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున సీడీపీవోలు, సూపర్వైజర్లు, మహిళా సాధికారత బృంద సభ్యులు, ఐసీపీఎల్, ఐసీడీఎస్ చైల్డ్ లైన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. బాలికల దినోత్సవం వారోత్సవాలలో వివిధ పాఠశాలలు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా యాతకుల ప్రమోద్ కుమార్



ఎల్బీనగర్, జనవరి 24 సుధీనం న్యూస్:కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా ఎస్సీ సెల్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ యాతకుల ప్రమోద్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ నగరిగారి ప్రీతమ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన యాతకుల ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పథకాల ఫలాలు ప్రజలకు అందేలా చూస్తానని తెలిపారు. అదే విధంగా రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానని హామినిచ్చారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, నగరిగారి ప్రీతమ్ తదితరులకు యాతకుల ప్రమోద్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి: మలక్ పేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ చంద్రశేఖర్




మలక్పేట్. జనవరి:24: వాస్తవ తెలంగాణ న్యూస్:రోడ్డు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలను నడపాలని మలక్ పేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసంలో భాగంగా బుధవారం ఆర్టీసి డ్రైవర్లకు ధ్వని, వాయు కాలుష్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, డ్రైవర్లు పాల్గొన్నారు.

# 175 కి 175 సీట్లలో విజయం సాధిస్తాం

## వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత పంపిణీలో ఎమ్మెల్యే మేకపాటి




చేజర్ల జనవరి 24 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) జగనన్న ఒక మాట ప్రజలకు చేస్తానని చెబితే అది ఎంత కష్టమైనా ఎంత భారమైనా తప్పకుండా నెరవేరుస్తారని 2019 వరకు అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరాను ప్రతి సంవత్సరం అందచేస్తూ ఈ సంవత్సరం వరుసగా నాల్గవ విడత అందచేసి మాట నిలబెట్టుకున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చేజర్లలో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో కోవిడ్ తో రెండేళ్లు రాష్ట్రానికి ఎటువంటి ఆదాయం లేకపోయిన ముఖ్యమంత్రి జగనన్న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. వైఎస్సార్ ఆసరా కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ.25వేల కోట్లను అందించారన్నారు.సంక్షేమ పథకాలు అమలు చేస్తే మన రాష్ట్రం మరో శ్రీలంక అవు తుందంటూ ప్రతిపక్ష పార్టీలు ప్రచారాలు సాగించారని అయితే ఇప్పుడు అలాంటి సంక్షేమ పథకాలు మరింతగా తాము అమలు చేస్తామంటూ మెనిఫెస్టోల్లో చెబుతున్నారని ఇలాంటి వారి మాటలు మీరు విశ్వసిస్తారా అని ప్రశ్నించారు.గతంలో అమరావతి పేరుతో మరెన్నో కార్యక్రమాలతో వారి అభివృద్ధినే చూసుకుని ప్రజల సంక్షేమాన్ని మరవడంతోనే ప్రజలంతా ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకున్నారని మళ్లీ ప్రజలందరి ఆశీస్సులతో 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని పేర్కొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలి

**జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కరపత్రం ఆవిష్కరించిన కలెక్టర్ గౌతమ్,**



ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా ట్రాన్స్పోర్టు అధికారి కిషన్తో కలిసి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల2024, కు సంబంధించిన కరపత్రాన్ని, బ్యానర్, లను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 14వ తేదీ వరకు ఈ మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మోటారు వాహనాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయని ప్రస్తుత వేగవంతమైన, పోటీతత్వంలోని మానవతప్పిదాల వల్ల, అతివేగంగా వాహనాలను నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ గౌతమ్ వివరించారు. ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు విచ్ఛిన్నం కావడంతో పాటు ఎంతో మంది క్షతగాత్రులు కావడం ఎంతో బాధాకరమని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. దీంతో పాటు రహదారి ప్రమాదాలతో వారిపై ఆధారపడిన కుటుంబాలు సైతం అనాథలవుతున్నాయని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి జాగ్రత్తగా వాహనాలు నడపాలని కలెక్టర్ సూచించారు. అలాగే అతివేగం ప్రమాదకరమని మద్యం సేవించి, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని డ్రైవింగ్ లైసెన్సులు లేని వారు వాహనాలు నడపరాదని కలెక్టర్ గౌతమ్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని కలెక్టర్ గౌతమ్ ఆకాంక్షించారు.

# కుషాయిగూడ డిపోలో డ్రైవర్స్ డే ఉత్సవాలు







వాస్తవ తెలంగాణ రిపోర్టర్ కాప్రా :తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో కుషాయిగూడ డిపో లో డ్రైవర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి చంద్రకాంత్ మాట్లాడుతూ డిపోలో డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ రజిత అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ పి. వెంకటేష్ సూపర్వైజర్లందరూ డ్రైవర్లకు పూలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియపరిచారు.బస్టాండ్ లో సేఫ్ డ్రైవింగ్ పై ప్రయాణికుల సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. ఈ సి ఐ ఎల్ క్రాస్ రోడ్ నందు ,కార్లు ఇతర వాహనాలు నడిపే వారికి పూలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్కాజ్గిరి ఎస్పై రమేష్ కుమార్ డిపోలో ఉత్తమ డ్రైవర్లను సన్మానించి పూలతో అభినందనలు తెలియపరిచారు

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గద్దం వెంకయ్య,-సీతమ్మ, మనవరాలైన నందిని కి పుష్పాలంకరణ-ఓణీల వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి, కుమారి నందిని ని ఆశీర్వదించారు. కార్యక్రమం తదనంతరం యాదవులు, గొర్రెల పెంపకం దారులు మల్లి బాబు యాదవ్ ని రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం గురించి ప్రస్తావించి, రెండో విడత గొర్రెల కోసం అధికారుల ఆదేశాల మేరకు డీడీలు తీశామని, కానీ మాకు గొర్రెలు ఇవ్వకుండా బి ఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని తెలపగా అతి త్వరలో గొర్రెల పంపిణీ కార్యక్రమం పై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్దం వెంకన్న, ఇమ్మడి రామనాథం ,గోపిరెడ్డి, వెంకటరెడ్డి కాత్రాల వీరబాబు, గద్దం శ్రీను జల్ల శ్రీను మల్లయ్య గడ్డి కొప్పుల నారాయణరెడ్డి, కృష్ణ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# జనవరి 26న కార్మిక, రైతు వ్యవసాయ కూలీల ర్యాలీ నీ జయప్రదం చేయండి నెమ్మాది వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి పిలుపు




సూర్యాపేట టౌన్,జనవరి 24, (వాస్తవ తెలంగాణ న్యూస్) :జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక నిర్ణయాల కారణంగా జరుగు పారిశ్రామిక గ్రామీణ బంద్ ను జిల్లా వ్యాపతంగా జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది పిలుపునిచ్చారు జిల్లా కార్యాలయం లో సీఐటీయూ, మరియు రైతు వ్యవసాయ సంఘాల జాయింట్ సమావేశంజరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్. మతన్మోధ, నయా ఉదారవాద, విచ్ఛిన్నకర విధానాలను వెనుకకు కొట్టేందుకు కార్మిక వర్గం, రైతులు వ్యవసాయకార్మికులు, పెద్ద ఎత్తున పారిశ్రామిక గ్రామీణ బంద్ ను జయప్రదం చేయడానికి ఏప్రిల్ 16వరకు జిల్లా, మండల, గ్రామ పంచాయతీ స్థాయిలో వివిధ రూపాల్లో ఐక్య కార్యాచరణ వేదికగా పోరాటాలు జరుగుతాయని నెమ్మాది తెలిపారు. బిజెపి అధికారంలో కి వచ్చిన తర్వాత కనీస వేతన చట్టం అమలు నోచుకోవడం లేదని, లేబర్ కొడులు తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నరని విమర్శించారు స్కీమ్ వర్కర్లు, హమాలీ రంగ కార్మికులు, భవన నిర్మాణ రంగం కార్మికులు, షెడ్యూల్ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు వేతన సవరణ జీవోను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వము విడుదల చేయాలని కోరారువ్యవసాయంకార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతూ సంఘ%శీ% జిల్లా కార్యదర్శు దండ వెంకటరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసే వ్యవసాయ చట్టాలను కంపెనీ వ్యవసాయ చట్టాలు తెచ్చే ప్రయత్నం చేస్తే రైతు సంఘాలూ 130రోజులు దేశ రాజధాని ఢిల్లీ నగరంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేసి మోడీ మెడ లు వంచి చట్టాలు అమలు కాకుండా అపిన చరిత్ర పోరాటాలకు ఉందన్నారుఉపాధి హామీ చట్టం నీరు గార్చేందుకు బిజెపి ప్రభుత్వము రెండు పూటల తంబు సిస్టమ్ తెచ్చిందన్నారు.%ూ×ుఖజ%, ఏరియా కార్యదర్శి నిమ్మల ప్రభాకర్,%×ఖీుఖ% జిల్లా సహాయ కార్యదర్శి కునుకుంట్లా సైదులు మాట్లాడుతూ జనవరి 26న జరుగు కార్మిక, రైతు వ్యవసాయ కూలీల ర్యాలీలో పెద్ద ఎత్తున కార్మిక రైతు వ్యవసాయ సంఘాలూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వా రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాల వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించి చైతన్యం చేయాలన్నారు ఈ సమావేశం లో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మీ, ఎం శేఖర్, పందిరి సత్యనారాయణ రెడ్డి, ఆటో యూనియన్ల నాయకుడు మురళి, హమాలీ సంఘము అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, భవన నిర్మాణ రంగం నాయకులూ కోడి ఎల్లయ్య, టైలరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, సింహాద్రి, భారత్, అర్వపల్లి, షంభయ్య, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి ఫాష, తదితరులు పాల్గొన్నారు

# ఆహ్వానం



ఈ నెల 25వ తేదీన అనగా గురువారం (రేపు) మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ బూత్ లెవల్ మీటింగ్ ఉంది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే గారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారితో పాటు పాలేరు ఎమ్మెల్యే, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యులు హాజరవుతారు. కావున మన పాలేరు నియోజక వర్గంలోని మండల బూత్ లెవల్ ఏజెంట్లు తప్పక హాజరై ఈ సమావేశాన్ని జయప్రదం చేయగలరు.

# సూపెరిండెంట్,ఆర్.ఎం.ఓ లను సన్మానించిన పే బ్యాక్ సొసైటీ సభ్యులు



ఖమ్మం,జనవరి 24 :ఖమ్మం జిల్లా ప్రధాన వైద్య శాల మాత శిశు సూపరింటెంట్ గా బాధ్యతలు చేపట్టిన డా.బుంగా బాబు రత్నాకర్ అలాగే ఆర్.ఎం.ఓ డా.భూక్యా.రాంబాబు లను పే బ్యాక్ సొసైటీ వ్యవస్థాపకులు జంగం. లక్ష్మణ రావు,చిలక బత్తిని కనకయ్య ఆధ్వర్యంలో ,టి ఎన్ జి ఓస్ మెడికల్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పిరంగి శ్రీనివాస్ మరియు జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించి భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ మేమొంటోను అందజేయటం జరిగింది.ఈ సందర్భంగా పే బ్యాక్ సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ రావు, కనకయ్య లు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత మహనీయులు డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ పేదలకు నిరంతరం వైద్య సేవలను అందిస్తూ,సమాజ సేవలో ముందున్న డాక్టర్ లకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సవ్వడి సెల్ పాయింట్ వాసు సీనియర్ జర్నలిస్టులు మోటపోతుల బాబురావు, పప్పుల.వేణుగోపాల్,పాగా యోన,మురళి,పప్పుల నాగేశ్వర రావు,అంజయ్య,రాంబాబు,రాము తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా టీఎస్ జెఏ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



సూర్యాపేట టౌన్,జనవరి 24( వాస్తవ తెలంగాణ న్యూస్ ) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో అసోసియేషన్ నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో గల కిరాణం మర్చంట్ భవనంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి ప్రతి సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు ఇప్పటికీ సొంత ఇండ్లు లేక అధ్యయనల్లో కాలం గడుపుతున్న జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నారన్నారు.అన్ని ప్రభుత్వాలు జర్నలిస్టులను వాడుకొని వదిలేసేవి గానే ఉన్నాయి జర్నలిస్టుల సంక్షేమం గురించి ఆలోచన చేసే ప్రభుత్వాలు కనిపించట్లేదు అన్నారు. ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఉచిత హెల్త్ కార్డులు ఇంటి స్థలాలు లేదా ప్రత్యేక ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు.అదేవిధంగా ప్రభుత్వ గుర్తింపు కార్డులు పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల ఆత్మగౌరవ భవనాలు (ప్రెస్ క్లబ్)నిర్మాణాలు చేయాలని డిమాండ్ చేశా-రు.ఎటువంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు ఉచితంగా సేవ చేస్తున్న వర్కింగ్ ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఉచిత విద్యుత్తు ప్రతి ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలన్నారు.ఇదే వృత్తిని నమ్ముకొని ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న తమకు వార్తల సేకరణ కోసం ప్రతిరోజు లీటర్ పెట్రోల్ ఫ్రీగా పోసే విధంగా ప్రత్యేక కార్డులు జారీ చేయాలన్నారు.తమ డిమాండ్లను వెంటనే పరిష్కారం దిశగా ప్రభుత్వాలు కృషి చేయకపోతే అన్ని అసోసియేషన్లను యూనియన్లను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువరన్ ఆచార్యులు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గట్టిగుండ్ల రాము,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొరివి సతీష్ యాదవ్,ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలుకల చిరంజీవి,సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎల్ నాగబాబు, సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు బరి గల విజయ్ కుమార్,గరిడేపల్లి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి సైదయ్య,సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు పడిసిరి వెంకట్, సూర్యాపేట పట్టణ ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుసూదన్,సహాయ కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు

## అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్ల, అధికారుల పైన సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.

**- కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)జిల్లా కార్యదర్శి**



సూర్యాపేట టౌన్,జనవరి 24 (వాస్తవ తెలంగాణ న్యూస్) : మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనుల్లో జరిగిన అవినీతిపై సిటింగ్ జడ్జితో ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపి, దానికి కారకులైన కాంట్రాక్టర్లు, అధికారులు,గత అధికార పార్టీ నాయకుల పైన చర్యలు తీసుకోవాలని,పట్టణంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్‌లి మాట్లాడుతూ 2014 బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి 2023 ఎలక్షన్ల వరకు సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ప్రతి అభివృద్ధి పనుల కాంట్రాక్టును కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డికి,అతని అనుచరులకు అప్పగించినారు. ఇతనికి గతంలోని అధికార పార్టీ నాయకులు, అధికారులు అండగా నిలిచి అభివృద్ధి పనులన్నిటిలో నాణ్యత లేకుండా నకిలీ పనులు జరిగెలా సహయ పడి అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఈనాడు ఆఫీసు నుండి ఎస్వి డిగ్రీ కాలేజ్ వరకు జరిగిన రోడ్డు వెడల్పు పనులు నాణ్యత కోల్పోయి అక్కడక్కడ గుంతలు ఏర్పడుతున్నాయి అన్నారు. ఈ రోడ్డు పనిని అనేక సంవత్సరాలు పెండింగ్ లో ఉంచి చివరికి ఎలక్షన్ల ముందు ఇబ్బడి ముబ్బడిగా చేసి నాణ్యత లేకుండా పోశారన్నారు. అదేవిధంగా సద్దలచెరువు గత ఎనిమిది సంవత్సరాల నుంచి పని చేస్తూనే ఉండి ఈరోజు వరకు పూర్తిగా కాకుండా మిగిలించారు. దీని పని మొత్తంలో కూడా నాణ్యత లోపమే కనిపిస్తుంది. ఈ కాంట్రాక్టర్లు ఏ పని చేసిన అక్కడ అవినీతి రాజ్యమేలుతుంది అన్నారు. ప్రతి అభివృద్ధి పనులు నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తుంది.రోడ్లతోపాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, పుల్లారెడ్డి చెరువుకు వెళ్లే మురికి నీటిని శుద్ధి చేసే ప్లాంట్,ఇతర అన్ని అభివృద్ధి పనుల్లో మరియు సిసి రోడ్ల తో సహా అవినీతి జరిగిందని అన్నారు ఆరోపించారు. ఈ అవినీతిపై సిటింగ్ జడ్జితో ఎంక్వైరీ కమిటీ వేసి, విచారణ జరిపించి, అవినీతి కారణమైన కాంట్రాక్టర్లను, అధికారులను, గత అధికార పార్టీ నాయకులను కఠినంగా శిక్షించి, వారు తిన్న అవినీతి సొమ్మును వెలికి తీసి, ప్రజా అవసరాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు.ఇదే విషయంపై మేము గతంలో కలెక్టర్ గారికి, మున్సిపల్ కమిషనర్ గారికి %=సూ% ద్వారా వివరాలు అడిగాము కానీ ఈరోజు వరకు ఎలాంటి వివరాలు ఇవ్వలేదు. విచారణ జరపలేదు. అందుకే ఈరోజు మునిసిపాలిటీ ఆఫీసు ముందు ధర్నా చేయడం జరిగింది.పదిహేను రోజుల్లో దీనిపైన ఎంక్వయిరీ కమిటీ వేయించకపోతే మా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చించారు. అదే విధంగా తక్షణమే పట్టణంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ,పార్టీ డివిజన్ నాయకులు వీరబ-ోయిన రమేష్, ఎస్కే సయ్యద్, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక,కోశాధికారి జయమ్మ, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, ఐఎఫ్టియు నాయకులు వాజీద్, చిత్తలూరి లింగయ్య, లక్ష్మి,పద్మ,రాజేష్, చిరంజీవి, గౌరమ్మ,లక్ష్మి,చిట్టి తదితరులు పాల్గొన్నారు

## బాపట్ల ఎమ్మెల్యేగా టిడిపి జనసేన బలపరిచిన అభ్యర్థిదే గెలుపు



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ :బాపట్ల వైసీపీ సీటు నాదే.. గెలిచేది నేనే అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే కోన రఘుపతి పార్టీని వీడి వెళుతున్న నాయకుల్ని ఎందుకు తన దారిలోకి తెచ్చుకోవడం లేదు..?ఈ డైలాగులతో గతంలో ఏ ఎమ్మెల్యే అయినా ఫ్లెక్సీలు పెట్టుకున్నారా.. ఇది మీకు సిగ్గుచేటు కాదా..?సీటు నాదే అని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే పేరు ఇప్పటివరకు విడుదలైన ఏ జాబితాలో ఎందుకు లేదు..?పదేపదే తాడేపల్లి ప్యాలెస్ వెళ్లి ముఖ్యమంత్రి జగన్ ను ఎందుకు కలుస్తున్నట్టో..?బాపట్ల నియోజకవర్గంలో అభివృద్ధి ప్రజలు ఆశించిన స్థాయిలో జరగలేదు.వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన బలపరిచిన అభ్యర్థే బాపట్ల ఎమ్మెల్యే గా గెలుస్తారు.జనసేన బాపట్ల నియోజకవర్గ సమన్వయ కర్త నామన వెంకట

## భారీ తిరంగా ర్యాలీ నిర్వహించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ తెలుగు :గణతంత్ర దినోత్సవ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్: బాపట్ల శాఖ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి సూళ్ళూరు యచంద్ర మరియు ఆర్ ఎస్ ఎస్ నగర కార్యవాహ ఉపేంద్ర జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో 1000 మంది విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సూళ్ళూరు యచంద్ర మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా దేశంలో అనేక విద్యార్థుల గుండెల్లో జాతీయ భావాలను నింపుతూ క్షణం క్షణం మాకణం కణం భరతమాతకే సమర్పణం అంటూ ఏబీవీపీ సమాజ శ్రేయస్ కోసం పనిచేస్తుందని. విద్యార్థుల సమస్యలు పరిష్కారం కొరకే కాకుండా విద్యార్థుల్లో చైతన్యం కోసం కూడా ఏబీవీపీ నిరంతరం పనిచేస్తుందని, భారతదేశ స్వతంత్రం కోసం అనేకమంది స్వతంత్ర సమరయోధులు ప్రాణాలర్పించారని వారు కన్నా కలలన్నిటిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని వాటిని నెరవేర్చకు కృషి చేయాలని, ఏబీవీపీ సాధిస్తున్న ప్రతి విజయం ఈ దేశం కోసం నిరంతరం సరిహద్దుల్లో గస్తీగాస్తు ప్రాణాలు సైతం అర్పిస్తున్నటువంటి ప్రతి సైనికుడికి అంకితం చేస్తుందని, ఇటువంటి అనేక కార్యక్రమానికి సమాజంలో ఉన్నటువంటి వ్యక్తులు కూడా పాల్గొనేందుకు సిద్ధపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మురళి , వెంకట రామకృష్ణ , కార్తికేయ, ఈశ్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులోవాల్మీకి సోదరుల దీక్షకు మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ యువనేత-రఘుప్రసాద్ రెడ్డి.





ఆలూరు జనవరి 24 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు.ఆలూరు నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు అర్థగేరి రఘుప్రసాద్ రెడ్డి ,మన రాష్ట్రంలో వాల్మీకులను ఎస్ టి జాబితాలోకి చేర్చాలని గత నాలుగు రోజులుగా తాలూకా సా-ధయిలో ఆలూరు పట్టణంలో నిరవధిక దీక్ష నిర్వహిస్తున్న వాల్మీకి సోదరుల దీక్షాకార్యక్రమానికి హాజరై వారికి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఆంధ్ర రాష్ట్రంలోనే వాల్మీకులను రెండు భాగాలుగా విభజించి ఒక ప్రాంతంలో ఎస్టీలు గాను మరొక ప్రాంతంలో బీసీలుగాను చూడడం మంచి పద్ధతి కాదు అన్నారు. రాయలసీమలో ఉండే వాల్మీకి సోదరులను బీసీలుగా గుర్తించి వారి అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్నారు అలా కాకుండా ఆంధ్ర రాష్ట్రంలో ఉండే వాల్మీకి సోదరులందరినీ ఎస్టీ జాబితాలో చేర్చి వారికి రిజర్వేషన్లు కల్పించి పక్క రాష్ట్రంలో మాదిరిగా వీరికి కూడా అన్ని వసతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఆలూరు తాలూకా వాల్మీకి సోదరులు అలాగే తెలుగుదేశం సీనియర్ నాయకులు,కార్యకర్తలు,వివిధ హెూదాలలో ఉన్న టిడిపి నాయకులు,తెలుగుయువత,

ఇట్ల ఐ టి డి పి, టి ఎన్ ఎస్ ఎఫ్, టి ఎన్ టి యు సి,నందమూరి,నారా,కోట్ల అభిమానులు అభిమానులు,తెలుగుదేశం పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు వారి టీమ్ అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పత్తికొండ పర్యటనను జయప్రదం చేద్దాం. టిడిపి నాయకులు.





ఆలూరు జనవరి 24 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశమై ఈనెల 28న పత్తికొండకు విచ్చేయుచున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనలు జయప్రదం చేయుటకు కార్యాచరణ రూపొందించుకుందామని తెలుగు యువత అధ్యక్షుడు హెచ్ రఘు ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన సమావేశంలో చర్చించుకున్నారు. కార్యాచరణ ఏ విధంగా ఉంది అనే విషయాన్ని ప్రతి నాయకుడు కార్యకర్త అభిమాని తమ సూచనలు తెలియజేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ అశోక్ యాదవ్ సూచించారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ నేడు అనగా గురువారం మన నియోజకవర్గ ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో ప్రణాళికను సిద్ధం చేసుకుందామని ఆయన టిడిపి నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నారాయణ, నరసప్ప, భాస్కర్ నాయుడు, నాగరాజు,దేవేంద్ర, సూరి, ఉగాది రాము, గుండన్న, చంద్రశేఖర్, రామాంజని, లక్ష్మీపతి, హనుమప్ప, మహేష్, రాముడు, మంగయ్య, మరియు అనేకమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆలూరు తెలుగుదేశం పార్టీటికెట్ పై అపోహలు సృష్టించవద్దు నాయకులకు తెలుగు యువత అధ్యక్షుడు రఘు ప్రసాద్ రెడ్డి సూచన.



ఆలూరు జనవరి 24 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత అధ్యక్షుడు రఘు ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కొందరు ఆకతాయిలు టికెట్ వాళ్లకు వచ్చింది వీళ్ళకి వచ్చిందని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నాయకుల మనో భావాలు దెబ్బ తినే విధంగా టీ షాపుల దగ్గర, మెడికల్ షాపుల దగ్గర మాట్లాడడం మానుకోండి. అధిష్టానం ఆలూరు తెలుగుదేశం పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా అందరం కలిసికట్టుగా పనిచేసి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగాను, మారా లోకేష్ బాబు నాయకత్వాన్ని బలపరుస్తూ ముందుకు వెళ్లాలి తప్ప కార్యకర్తలు నాయకులు తమ ఆలోచనలు మార్చుకునే విధంగా కొందరు అపోహలు సృష్టిస్తూ వారి మనోభావాలను తప్పితే విధంగా చేస్తున్నారు అలాంటి వారికి నేను ఒక్కటే సూచిస్తున్న మీకు ఇష్టమైతే పార్టీకి పని చేయండి లేదా మరో దారి చూసుకోండి అంతేకానీ పార్టీ నాయకులను కార్యకర్తలను కించపరిచే విధంగా ప్రవర్తించకండి అని చెప్పి ఆయన అన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మీతో ఏమైనా చెప్పాడా సుజాతమ్మకు టికెట్ ఇవ్వను మీకే టికెట్ ఇస్తానని చెప్పి ఉంటే బహిరంగంగా మాట్లాడండి అధిష్టానం ఇంతవరకు ఎవరిని ఎన్నిక చేయలేదు అది స్థానం ఎవరికి టికెట్ ఇస్తే వారికి పని చేద్దాం ఆలూరు గడ్డపై తెలుగుదేశం జెండా ఎగురు వేద్దామని దృఢ సంకల్పంతో మేమున్నాం మీరు మాట్లాడే మాటలను మేము వేరే విధంగా అర్థం చేసుకుని మా భావాలను మార్చుకునే విధంగా మీరు ప్రవర్తించకండి అని ఆయన అన్నారు. ప్రస్తుతం మాకు టికెట్ వస్తుంది అని మాట్లాడేవారు ఎన్ని కార్యక్రమాలు చేశారు ఏ ఏ కార్యక్రమాల్లో పాల్గొన్నారు తెలియజేయాలన్నారు. చంద్రబాబు నాయుడు ని జైల్లో పెడితే 33 రోజులు ఆలూరు పాత బస్టాండ్ ఏరియాలో దీక్షలు చేపట్టిన ఘనత ఒక కోట్ల సుజాతమ్మకి ఉందన్నారు. బెయిల్ పై బయటకు వచ్చిన తర్వాత 1000 రూపాయలు బాణాలు కాల్చి మేమే బయటికి తెప్పించామనే విధంగా ప్రవర్తించడం మీ మూర%ంత్వమని ఆయన అన్నారు. రండి మీరు మేమంతా కలిసి అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తే వారికి పని చేసి చంద్రబాబునాయుడుని తెలుగుదేశం పార్టీని ఆలూరు గడ్డపై నిలబెడదాం అది ఆలోచించండి కానీ కుయుక్తులు పన్నుతూ కుతంత్రాలు చేస్తూ ఎన్ని రోజులు జీవితం గడపలేరు ఏదో ఒక రోజు అలా చేసిన వారికి దేహశుద్ధి తప్పదు అని ఆయన అన్నారు. ఇకనైనా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఏకతాటిపై నిలబడి మన ఎజెండా తెలుగుదేశం జెండా ఎగురవేయడమే అనే ధ్యేయంతో ముందుకు నడుద్దాం రండి అని ఆయన మరొక్కసారి సహ పార్టీ అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పొలిచర్లలో పర్యావరణ రహిత పొయ్యిలు పంపిణి చేసిన ఐసీఐసీఐ ఫౌండేషన్



గూడూరు, వాస్తవ తెలంగాణ :ఈరోజు పొలిచర్ల గ్రామంలో పర్యావరణ రహిత పొగ చురని పొయ్యిలు గ్రామ సర్పంచ్ శ్రీ విజయభాస్కర్ రెడ్డి, ఐసీఐసీఐ ఫౌండేషన్ జిల్లా అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు చేతులు మీదుగా మహిళా రైతులకి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసీఐసీఐ ఫౌండేషన్ జిల్లా అభివృద్ధి అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పల్లెల్లో ఇందన పొదుపులో భాగంగా,మహిళా రైతుల ఆదాయం పెంచడానికి ఈ పొయ్యిలు పంపిణి చేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఫెసిలిటేటర్లు మస్తానమ్మా, మస్తానయ్య మరియు గోపాల్ పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి నివాసానికి దీపాదాస్ మున్షీ



హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసానికి బుధవారం ఉదయం వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి ఆహ్వానం మేరకు మున్షీ వారి నివాసానికి వెళ్లారు. ఇంటికి వచ్చిన దీపాదాస్ మున్షీని అతిథి మర్యాదలతో పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య రాబోవు పార్లమెంట్ ఎన్నికలు తదితర రాజకీయ అంశాలపై ప్రస్తావన జరిగినట్లు తెలుస్తోంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028